మరొకడు చదివేది:

వదనరుచి విజితచంద్రో
వచనవిలాసాభినందితాచార్యః
యువతీజన నవమదనో
జయతి సదా విజయరాఘవో రాజా॥

అనుటగాదా యీశ్లోకము. లెస్సాయెనయ్యా.

మధురకవిమాట: ఓయి, ప్రాకృతభాషను ఎవరైనా రచన చేసేరు. శౌరసేనిభాషను సమస్యయిచ్చేగాని యీ శూరసేనుని గుణాలు వర్ణించెదవా?

సార్వభౌమునిమాట: మంచిదేకదందున నీపాండిత్యంచూతాం. ఆలాగే సమస్య యియ్యవయ్యా.

మధురకవి సమస్యయిచ్చేది:

"తుహప్పదావో తమో హారది"

సార్వభౌముఁడు సమస్యపూరించేది:

శౌరసేని: సుయ్యోబ్భవం మహందోమణ్ణారుదాసఛమావాళ।
జుత్తణ్ణిమంఖుదాణిం తుహప్పదావో తమోహారది॥

ఛాయ (మరొకడు విన్పించేది)

శ్లో. సూర్యోద్భవాన్ మహాన్ మన్నారుదాసక్షమాపాల।
యుక్తమిదం ఖల్విదానీం తవప్రతాపస్తమోహారతి॥

అనుటగాదా! యీశ్లోకము లెస్సాయెనయ్యా.

రాఘవ వరద! నీవే నేనై, నావాక్కునిలిపి, నాతలపునిలిపి, చల్లని వాకిచ్చి, చక్కని వాకిచ్చి, యీయమ్మ తలచినతలంపు తార్కాణగా పలుకవయ్య.

వ. అని పలికి యాయెఱుకలకలికి యాకలకంఠినిఁ జూచి యేమనుచున్నది.

ఎఱుకతమాట : అమ్మాయమ్మ, ఎఱుకాడు గెఱుకాడుగే నోయమ్మ. చెయ్యంటె మగడు; భుజమంటె కొడు; కడుపంటెబిడ్డ నీయాలోసెన సెప్పేగాని, యీబుఱకనికి ఈబుఱకనికి బువ్వపెట్టవే బువ్వపెట్టవే దుండి! అది యెట్టువంటిదని అడుగుతావుండావే; సెయ్యే. నీమగ డెటువంటివాడని అడుగుతావుండావె. అయితే సెప్పే వినవేయమ్మ.

దరువు॥ ఎఱుకలకాంభోజి॥ జంపెతాళము॥

తరుణిరో పదియారు దానములు గడియలో
మెరయఁ జేసినయట్టి మేటియే యితఁడు॥
గోపాలదేవుఁడే కులదైవమనుచు
నేప్రొద్దు మదిలోన నెంచునె యితఁడు ॥౨॥
సమరాన నెదిరించు చండిమన్నీలను
విముఖులుగఁజేయు భూరమణుఁడె యితఁడు ॥3॥

తిప్పా:- ఓహోహో ! మహాచెప్పేమే తదనం సంవత్సరం తాటేటుమాసం అరవత్తెట్టిందేది పంచమీశుక్రివారం పంచమీ నూటడెబ్భైరెండున్నరాబరక. మరిన్ని మంచిగా ఈఅక్షరమేందిరా తెలియలేదు.

మంచి:- అన్నగారూ ఈఅక్షరం 'బా' గాదమవే!

తిప్పా:- ఓరీ ఆగుడిసేదిరా!

మంచి:- అదా, చాకుగుళ్లో దీర్ఘమిస్తే చీ

తిప్పా:- నీవంటికొడుకు కలిగినందుకు తండ్రిని 'చీ'అనక మరెవరి ననేవు ! ఓరి, అదిగాదురా! 'పా' వలె ఉందిరా.

మంచి:- అన్నగారూ! ఆఅక్షరం 'పా' అవునే.

తిప్పా:- ఓరి! ఆగుడుసేదిరా ?

మంచి:- అన్నగారూ! పాకు గుళ్లో దీర్ఘమిస్తే 'పీ'.

తిప్పా:- ఓరిమంచిగా! చియ్యో పియ్యో పేడదేరా శుద్ధిచేసి చూతాం.

(మరిన్ని తిప్పాభట్లు పంచాంగం చెప్పేది)

పంచమీ శుక్రివారం పంచమి నూటడెబ్భై రెండున్నరా బరక. మూలానక్షత్రం నూటెనభైతొంభైరెండున్నరా బరక. పోగా ఉపరిపూర్వాషాఢ పడమటింటి వీరాంభట్ల కొడుక్కు అతిగండనామయోగం ఆతనికే చతుష్పాత్కరణం నన్నారు. రాత్రి త్యాజ్యం పదహారు ఘడియలమీదను.

అధికారి అడిగేది:-పప్పుతిప్పాభట్లుగారూ! ఒకప్రశ్న చెప్పండి.

మహాజనమాణిక్యంమాట: వాత్యారయ్యా, పెర్నాట్టు మాణిక్యత్తాళరి యారో. వుమక్కుం అవళుక్కుం యిబ్బడి యాపోచ్చా. యివళ్ శామత్యం యిట్టబోదు. కన్నియ ళిచ్చి మూళువష్షం అవళీశూత్తుం బారహోతిరింజిర్. మరందిరో.

పెర్నాట్టుమాణిక్యంమాట: అయ్యనుక్కు కం దెరియిమో. అంగెయిల్లోనాట్లం, అవళ్ అళక్కిరాళ్ వుమ్మొత్తె ఁడాళీపొం.

అప్పన్వాత్యారిమాట: ఓహోహో. తెర్నాట్టుమాణిక్యమో, నన్నా యిరుక్కిరాయో!

పెర్నాట్టు మాణిక్యంమాట: అయ్యనుక్కు యిప్పద్దాకం దెరింజెదె. వుంగుళాయి వుమ్మొత్తుఁడాళ్ విట్టుక్కానాల్ తెడి క్కొండుఫాలాం. అడపోడా వరడా.

అప్పంవాత్యారిమాట: అడఅడా అంబిరాయ పెర్నాట్టుమాణిక్యత్తాళ్ పాదతాడనం పణ్ణినాల్ ధన్యోస్మి.

వా. అని మరియు కావాలంగుడి అప్పంవాత్యారి మహాజన మాణిక్యమునుం జూచి యేమనుచున్నాడు.

అప్పన్వాత్యారిమాట: పళపళా మహాజనమాణిక్యమో మహా గస్సియా యిరుక్కురాయిమ్మాణి నటనం చిణ్ణువాయో, అందఅగ్రహారత్తిలె చవ్వప్పనాయక్కర్ కయిలెఅస్మె నొడపితామహర్ అరెఅరక్కాల్ భాగం పరిగ్రహం

బోగమాపెమాట :-మాకు దానమేలనయ్యా. త్యాగమియ్య వలె గాక.

తిప్పాభట్లు :-ఓరి మంచిగా !

మంచిగాడు :- ఏమే అన్నగారు ?

తిప్పా :-మొన్న కోమటివారిపడుచు సమర్తాడినప్పుడు గృహ యజ్ఞంచేస్తే వీసంకాసులు దక్షిణయిచ్చేరే. ఆకాసులు కొంచురారా.

మంచి :-అన్నగారూ, ఆకాసులు గోచిపాతనుకట్టుకొని అగిడి తలో ఈదలాడబోయినప్పుడు పడిపోయెనే.

తిప్పా :-ఓరి, వెట్టివాడా ! నీతోయేందిపోరా. పట్టుపట్టవస్త్రా లంర్ఘుమ.

బోగందానిమాట :-ఏమయ్యా పట్టేది ?

తిప్పా:- ఊరికేపట్టవమ్మా. రాయపాళెపు చిన్నకాసు.

బోగమాపెమాట :- కాసనంగానేంది ? వీసమనంగానేంది? మీాథోవతి యిప్పించవయ్యా.

తిప్పా :-అదేవస్త్రా మంచిగా.

మంచిగానిమాట :-ఏమే అన్నగారు?

తిప్పాభట్లు :-మీాయమ్మ యెషుబోయెరా ?

తిప్పాభట్లు పెండ్లాం యెల్లమమాట :-ఏమీా అవునష్యూ, పస రాన్కుకసప్పుదెస్తిరి ? అవునూ ఆవు కుడితితాగలేదు.

వ. అని సిగముడివేసుకొనివచ్చిన పప్పుతిప్పాభట్టునుజూచి సత్రిమధికారి యేమనుచున్నాడు.

అధికారి: ఏమోయి, అప్పుడే స్నానముచేసివస్తివా?
తిప్పా: ఓహోహో స్నానముచేసివస్తిమే! యిదిగో నాసిగచూడు
అధికారి: ఎక్కడస్నానం చేసివస్తివోయి?
తిప్పా: ఏట్లోను.
అధి: ఏరెక్కడ చెప్పుమా!
తిప్పా: ఏరా వెన్నెనిమాకుల(?) బైటికి దక్షిణముగాను.
అధి: మంచిప్రామాణికుడవోయి. ఆడేదల్లా దబ్బరలే. కొట్టు కొట్రా. తాళ్ళు, తాళ్ళు, తాళు, రావోయి రావోయి మాయేలినవారు బ్రాహ్మణ్యప్రభువులు గనక మేము బ్రాహ్మల పరీక్షించరాదు. నీవుయెట్లావున్నా పూజ్యుడవే అటుగనక సకలమైనవారున్ను వసావడవిచ్చేయరయ్యా.

ద॥ ఎరుకలకాంభోజి॥ రూపకం॥

అప్పాలువడలును- అతిరసములు
పప్పుభక్షింపను పప్పు-తిప్పాభట్లువచ్చె॥

మంచినీళ్ళవాడు: అయ్యలాకు-అమ్మలాకు
అయ్యలకమ్మల- కయ్యలకమ్మలకు॥
పెద్దలకు పిన్నలకు శీతళపాతాళ
పచ్చకర్పూర పరిమళగంగామృతం॥

తిప్పాభట్లు:- అడ అప్పంవాత్యారె అయ్యనోడ శొల్లి కొళ్ళేం, వారుం, వారుంబిళె అప్పంవాత్యారి అడతిప్పాభట్ట యెనక్కు తెలుంగు తెరియాదె. నీదానేశొల్లు మహా రాజనోడ సత్రితిలె మృష్టాన్నమా భుజియిచ్చాప్పోతె యాచ్చే, కొరయుంశొల్లివిడుం.

తిప్పా:- ఓయి సత్రిమధికారి, మేము తెల్పేమంటే సంకోచమవు చున్నదయ్యా.

అధికారి:- ఏలనయ్యా సంకోచం! వ్రారకే తెల్పండ.

తిప్పా:-అడ అప్పంవాత్యారె మేలేయెదుభిళా.

అప్పన్ వాత్యారి:- అడతిప్పాభట్టా, నీ తెలింగిలే యేదోకొళరి నాల్, యెనక్కు తెరియుమో.

తిప్పా:- అయితే లంజ.

అప్పంవాత్యారిమాట:- అడ, మెలా, నాలుం శొల్లుం లంజా అలంజో, యెన్నేశొన్నియే, యిందకూట్టిలుత్తుయెరుక్క తెరియుంబిళె, సంకోచమేన్, పణంకుడామల్ కూత్తి యూర్ వందాల్ తావిళెయెన్నే ఘుట్టియాశొల్లుం.

తిప్పాభట్లు:- అడపోడా వున్నేడోయేదు. వినవయ్యా యెల్లమ రాజయ్య లంఝుమగారు...

అధికారి:- లంఝుమగారు యేందిః అవతలచెప్పండ.

తిప్పాభట్లు:- లంఝుమగారనంగా యేందే. లంఝుమగారిచేత వొకసారి అపనిపించవలె నంచున్నారం. ఇదిమామనవి

